

సాక్షి
గుంటూరు
శుక్రవారం । 20 । అక్టోబర్ । 2023



సాగర్ నీటిమట్టం

విజయపురిసౌత్: నాగార్జున సాగర్ జలాశయ నీటిమట్టం గురువారం 525.60 అడుగుల వద్ద ఉంది. ప్రధాన జలవిద్యుత్ కేంద్రానికి 23,520 క్యూసెక్కులు విడుదలవుతోంది.



సాగునీటి సమాచారం

తాడేపల్లిరూరల్ (దుగ్గిరాల) : కృష్ణా పశ్చిమ ప్రధాన కాలువకు సీతానగరం వద్ద గురువారం 4513 క్యూసెక్కులు విడుదల చేశారు. హై లెవల్ కాలువకు 236 క్యూసెక్కులు వదిలారు.

పంచముఖ గాయత్రీదేవిగా భువనేశ్వరి అమ్మవారు



నరసరావుపేట రూరల్: కోటప్పకొండలోని శ్రీ భువనేశ్వరి సమేత శ్రీ నీలకంఠేశ్వరి స్వామి దేవస్థానంలో అమ్మవారు గురువారం పంచముఖ గాయత్రీదేవిగా దర్శనమిచ్చారు.


నలుగురూ మెచ్చేలా..

- ఉద్దండులకు ఉన్నత పురస్కారం
- ఉమ్మడి గుంటూరు జిల్లాలో నలుగురికి 'వైఎస్సార్' అవార్డులు
- సర్వత్రా హర్షాతిరేకాలు

వైఎస్సార్ లైఫ్‌టైమ్ ఎచీవ్‌మెంట్/వైఎస్సార్ ఎచీవ్‌మెంట్ అవార్డులను రాష్ట్రప్రభుత్వం గురువారం ప్రకటించింది. ఉమ్మడి గుంటూరు జిల్లాకు చెందిన నలుగురు విశిష్ట వ్యక్తులను సమున్నత పురస్కారం వరించింది. హరికథకుడు, తొలి తరం నేపథ్యగాయని, జిల్లాతో అనుబంధం కలిగిన నాదస్వర దంపతులు, బ్యాడ్మింటన్ కోచ్ ఈ అవార్డులకు ఎంపిక కావడం విశేషం.

– తెనాలి

హరి'కథానాయకుడు'



కోట సచ్చిదానందశాస్త్రి

తెలుగునాట ప్రసిద్ధి చెందిన హరికథకుడు కోట సచ్చిదానందశాస్త్రి భాగవతార్. ఆయన రామాయణ, భారత, భాగవతాలనూ శ్రావ్యంగా, సరస చతురోక్తులతో పండిత, పామర జనరంజకంగా గానం చేసి హరికథకు విశేష ప్రాచుర్యం కల్పించారు. ఏడు దశాబ్దాలుగా దేశవిదేశాల్లో వేలాది ప్రదర్శనలిచ్చారు. శతాధిక కథావారసులను తీర్చిదిద్దారు. సచ్చిదానంద శాస్త్రి స్వస్థలం ప్రకాశం జిల్లా అద్దంకి. తల్లిదండ్రులు వెంకట శివయ్య, సుబ్బమ్మ. పురోహితుడైన తండ్రి దగ్గరే శాస్త్రి చిన్నతనంలో వేదవిద్య అభ్యసించారు. బ్రాహ్మణకోడూరులోని మధూకర వృత్తితో పమిడిమర్రు సుబ్బావధానులు దగ్గర వేదవిద్య నేర్చారు. 14 ఏళ్ల వయసులో తండ్రి మరణంతో ఐదుగురు ఆడపిల్లలు, ఇద్దరు మగబిడ్డల్లో పెద్దవాడైన సచ్చిదానందశాస్త్రికి కుటుంబ బాధ్యతలు మీద పడ్డాయి. పౌరోహిత్యం చేస్తూనే, స్వయంగా కథాగానం సాధన చేశారు. అదే జీవనాధారమైంది. 56 ఏళ్ల క్రితం గుంటూరులో స్థిరపడ్డారు. ఎంతో మందికి శిక్షణనిచ్చారు. చతురోక్తులు, సరస సంభాషణలతో హరికథాగానం చేయడం సమకాలీన అంశాలను చొప్పించడం శాస్త్రి ప్రత్యేకత. దీనివల్ల ఆకాశవాణిలో టాప్ ఏ గ్రేడ్ ఆర్టిస్టయ్యారు. రాష్ట్ర ప్రభుత్వం 'కళారత్న'తో ఆయనను గౌరవించింది. 'హరికథా సామ్రాజ్య సార్వభౌమ', 'కథాగాన కళాకోవిద', హరికథాగాన కళారవ' వంటి బిరుదులెన్నో పొందారు. 2019లో కేంద్ర సంగీత నాటక అకాడమీ అవార్డు స్వీకరించారు. గత జనవరిలో భారత ప్రభుత్వం 'పద్మశ్రీ' పురస్కారంతో సత్కరించింది. పద్మశ్రీ అందుకున్న ఏకైక హరికథకుడిగా కీర్తి గడించారు. ఇప్పుడు రాష్ట్రప్రభుత్వ అవార్డును అందుకోనున్నారు.

జతగా జయని'నాద'ం



కాలేషాబి మహబూబ్ సుభాని దంపతులు

శుభకరమైన నాదస్వరం భారతీయులకే పరిమితమైన గొప్ప సంగీతం. కలైమామణి షేక్ కాలేషాబీ, మహబూబ్ సుభాని దంపతులు ఆసియాలోనే అతి పెద్ద పుణ్యక్షేత్రమైన శ్రీరంగం కేంద్రంగా దేశవిదేశాల్లో నాదస్వర కచేరీలు ఇస్తున్నారు. నాదస్వర విద్వాన్ షేక్ చినమౌలానా శిష్యురాలు షేక్ కాలేషా బీ. భర్త మహబూబ్ సుభానితో కలిసి ఆ వారసత్వాన్ని కొనసాగిస్తున్నారు. స్వస్థలం ప్రకాశం జిల్లా. చిలకలూరిపేటకు చెందిన చినపీరుసాహెబ్ మనుమడు మహబూబ్ సుభాని. కర్నూలులోని శారదా సంగీత కళాశాలలో దంపతులిద్దరూ సంగీత సాధన చేశారు. శ్రీరంగంలోని పద్మశ్రీ చినమౌలానా సంగీతాశ్రమంలో మెరుగులు దిద్దుకున్నారు. తమిళనాడులోని తిరువయ్యారులో జరిగిన సంగీతోత్సవాల్లో అనుకోకుండా లభించిన అవకాశంతో ఇక వెనుదిరిగి చూడలేదు. తమిళనాడులోని అన్ని దేవస్థానాల్లోనూ కచేరీలిచ్చారు. దేశవిదేశాల్లో వేలాది కచేరీలు చేశారు. ఆదరించిన శ్రీరంగంలోనే స్థిరపడ్డారు. 1994లో తమిళనాడు ప్రభుత్వం 'కలైమామణి' బిరుదుతో సత్కరించింది. కుమార్తెల్లో ఒకరైన మీరాబాయిని తెనాలి ఇచ్చారు. మాజీ రాష్ట్రపతి ఆర్.వెంకట్రామన్ కుటుంబానికి ప్రత్యేకంగా కచేరినిచ్చారు. అనంతరం రాష్ట్రపతి భవన్ నుంచి వచ్చిన ఆహ్వానంపై 2004లో అప్పటి రాష్ట్రపతి అబ్దుల్ కలాం, ఇతర అతిథులకు తమ నాదస్వరంతో వీనుల విందు చేశారు. ఆయన కోరికపై మానసిక వికలాంగుల పాఠశాలలకు వెళ్లి నాదస్వర కచేరీలనిచ్చారు. అబ్దుల్ కలాం సూచించినట్టే కుమారుడు ఫిరోజ్‌బాబు నాదస్వరంలో ప్రావీణ్యత సాధించి, తల్లిదండ్రులతోపాటు కచేరీలు చేస్తున్నారు. సుభాని దంపతులు పద్మశ్రీ గౌరవం స్వీకరించారు.

పురస్కారం అందు'కోచ్'



మార్టూరు: ప్రఖ్యాత బ్యాడ్మింటన్ కోచ్ పుల్లెల గోపీచంద్‌ను వైఎస్సార్ అవార్డు వరించింది. బ్యాడ్మింటన్ క్రీడాకారుడిగా, కోచ్‌గా అద్భుతంగా రాణించి అందరికీ సుపరిచితమైన ఈయనకు ఇంకొల్లు మండలం నాగండ్లకు అవినాభావ సంబంధం ఉంది. పుల్లెల గోపీచంద్ తల్లి సుబ్బరావమ్మ స్వగ్రామం ఇంకొల్లు మండలం నాగండ్ల. తండ్రి సుభాష్ చంద్రబోస్ స్వగ్రామం జే.పంగులూరు మండలం ఆరికట్లవారిపాలెం. వీరి కుటుంబం తాతల హయాం నుంచి నిజామాబాద్ జిల్లా ధర్మవరంలో వ్యవసాయ రీత్యా స్థిరపడింది. గోపీచంద్ తండ్రి చంద్రబోస్ బ్యాంక్ ఉద్యోగి. ఉద్యోగరీత్యా చీరాల, ఒంగోలు ప్రాంతాల్లో పనిచేసినప్పుడు గోపీచంద్ విద్యాభ్యాసం ఈ రెండు ప్రాంతాల్లో జరిగింది. గోపీచంద్ బ్యాడ్మింటన్ అకాడమీ స్థాపించి ఎందరినో అత్యుత్తమ క్రీడాకారులుగా తీర్చిదిద్దుతున్నారు.

సంగీత 'సరస్వతి'



తొలి తరం నేపథ్య గాయని రావు బాల సరస్వతి. అనుకరణలకు అతీతమైన అద్భుతస్వరం ఆమె సొంతం. సంగీతంలో ప్రత్యేక శిక్షణ లేకుండానే తనదైన శైలి, బాణీలో విశిష్టతను సాధించారు. సినీ సంగీతంలో కొత్త ఒరవడిని ప్రారంభించారు. లలిత సంగీతం పేరుతో నూతన విభాగాన్ని ఆవిష్కరించిన విదుషీమణి ఆమె. స్వస్థలం ఉమ్మడి గుంటూరు జిల్లాలోని బాపట్ల. 1928 ఆగస్టు 28న జన్మించారు. తండ్రి పార్థసారథిరావు సంగీతప్రియులు. గుంటూరులో రత్నా థియేటర్ నిర్మించారు. తండ్రిలానే బాలసరస్వతికి సంగీతం చిన్ననాటనే అబ్బింది. అప్పట్లో గుంటూరులో 'హెచ్ఎంవీ' గ్రామఫోను కంపెనీ ఉండేది. ఆ కంపెనీకి ఆరేళ్ల వయసులో సోలో రికార్డు పాడిన ఘనత దక్కించుకున్నారు. సుప్రసిద్ధ దర్శకుడు సి.పుల్లయ్య తీసిన 'సతీ అనసూయ–భక్తధృవ' సినిమాలో బాలనటిగా అవకాశం వచ్చింది. గంగ పాత్రలో నటించి పాడిన పాట పెద్ద హిట్టయింది. ఆ సినిమాలో నటిస్తుండగానే తమిళ చిత్రం 'భక్త కుచేల'లో రెండు వేషాల్లో నటించారు. పాటలు కూడా తనవే. మరో తమిళ సినిమా 'బాలయోగిని'లో టైటిల్ రోల్ పోషించారు. ఆ సినిమా తర్వాత చెన్నైలో సెటిలయ్యారు. ఎదిగాక మరికొన్ని సినిమాల్లో మంచి పాత్రల్లో నటించారు. 1944లో కోలంక జమీందారుతో వివాహంతో నటనకు స్వస్తిపలికి పాటలకు పరిమితమయ్యారు. 1941లో రేణుకావారి 'భాగ్యలక్ష్మి' సినిమాలో ఆమె తొలి ప్లేబాక్ పాట పాడారు. సినిమాలకు పాడుతూనే ఎస్.రాజేశ్వరరావుతో కలిసి లలిత సంగీతం పేరిట కొత్త విభాగాన్ని ఆవిష్కరించారు. లక్షల సంఖ్యలో అభిమానులను సంపాదించుకున్నారు. 1946లో సింహళ చిత్రం లైలామజ్నుకు సంగీతం సమకూర్చారు. 1974లో భర్త మరణం, దివాణాలు, వైభవాలు అంతరించటంతో చెన్నై, మైసూరు, బెంగళూరు తర్వాత హైదరాబాద్‌లో స్థిరపడ్డారు. 2015లో గుంటూరులో బొమ్మిడాల కృష్ణమూర్తి ఫౌండేషన్ బాలసరస్వతిని విశిష్ట సేవా పురస్కారంతో సత్కరించి రూ.లక్ష నగదు, రజత జ్ఞాపికను అందజేశారు. 'నిండుపున్నమి వెన్నెల'గా అభినందన సంచికను విడుదల చేశారు.

న్యూస్‌రీల్

మహాలక్ష్మీదేవిగా బాలచాముండేశ్వరి



అమరావతి: శ్రీదేవీ శరన్నవరాత్రి మహోత్సవాలలో భాగంగా బాలచాముండిక సమేత అమరేశ్వరాలయంలో గురువారం బాలచాముండేశ్వరి అమ్మవారిని మహాలక్ష్మీదేవిగా అలంకరించారు. సహస్ర కుంకుమార్చన, దేవి ఖడ్గమాల, త్రిశల, లలితా సహస్ర నామార్చన, శ్రీచక్రార్చన పూజలు నిర్వహించారు. ఆలయంలోని జ్వాలాముఖి, మహిషాసురమర్ధని అమ్మవార్లకు ప్రత్యేక పూజలు చేశారు. స్థానిక కన్యకాపరమేశ్వరి దేవస్థానంలో గాయత్రిదేవి, కోదండరామాలయంలో అమ్మవారిని భక్తులు పెద్ద సంఖ్యలో దర్శించుకుని పూజలు చేశారు.

సాగర్ జలాలు పొదుపుగా వాడుకోండి



నరసరావుపేట: సాగర్ జలాలను వచ్చే జనవరి వరకు పొదుపుగా వాడుకోవాలని ఎన్ఎస్పీ సూపరింటెండెంట్ ఇంజినీర్ దర్శిగుంట వరలక్ష్మి పేర్కొన్నారు. చిలకలూరిపేట, నరసరావుపేటలలో సాగర్ జలాలతో మంచినీటి చెరువులను నింపుతున్న సందర్భంగా గురువారం ఆమె కుడికాలువ అధికారులతో కలిసి పరిశీలించారు. వారు సంబంధిత మున్సిపల్ అధికారులకు పలు సూచనలు చేశారు. జనవరి వరకు ఈ సాగర్ జలాలను పొదుపుగా వాడుకోవాలన్నారు. కృష్ణానదిలో నీటి లభ్యత తక్కువగా ఉన్న దృష్ట్యా కృష్ణా రివర్ మేనేజ్‌మెంట్ బోర్డు ఆదేశాల మేరకు మళ్లీ జనవరిలో సాగర్ జలాలు నాగార్జునసాగర్ నుంచి విడుదల చేయవచ్చన్నారు. ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్ రేపూడి మల్లికార్జునరావు. డెప్యూటీ ఈఈ ముకిరి ఉమాశంకర్, ఏఈ బొంగు శ్రీనివాసరావు పాల్గొన్నారు.

నేడు కలెక్టరేట్‌లో ఎంప్లాయీస్ గ్రీవెన్స్

నరసరావుపేట: ప్రభుత్వ ఉద్యోగులు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారం కోసం కలెక్టరేట్‌లో శుక్రవారం ఉదయం 11 గంటలకు ఎంప్లాయీస్ గ్రీవెన్స్ నిర్వహిస్తున్నట్లు డీఆర్వో కె.వినాయకం గురువారం వెల్లడించారు. జిల్లాలోని ఉద్యోగులు హాజరై తమ సమస్యలను పరిష్కరించుకోవాలని ఆయన కోరారు. ఆర్టీసీలో ఎంప్లాయీస్ గ్రీవెన్స్ శుక్రవారం ఉదయం 10.30 గంటలకు స్థానిక ప్రజారవాణా అధికారి కార్యాలయంతోపాటు పలు డిపో మేనేజర్ల కార్యాలయాల్లో నిర్వహిస్తున్నట్లు జిల్లా అధికారి ఎన్వీ శ్రీనివాసరావు గురువారం పేర్కొన్నారు. ఉద్యోగులు ఆన్‌లైన్ లేదా వ్యక్తిగతంగా కలిసి తమ సమస్యలు పరిష్కరించుకోవచ్చని తెలిపారు.

రేపు ప్రత్యేక లోక్ అదాలత్

నరసరావుపేట టౌన్: మండల న్యాయసేవాధికార సంస్థ ఆధ్వర్యంలో ఈనెల 21వ తేదీన ప్రత్యేక లోక్‌అదాలత్ నిర్వహిస్తున్నట్లు 13వ అదనపు జిల్లా కోర్టు ఇన్‌చార్జి న్యాయమూర్తి పీవీఎస్ సూర్యనారాయణమూర్తి గురువారం తెలిపారు. అదాలత్‌లో రాజీపడదగ్గ క్రిమినల్ కేసులతోపాటు సివిల్ కేసులు పరిష్కరించనున్నట్టు పేర్కొన్నారు. ఈ అవకాశాన్ని కక్షిదారులు సద్వినియోగం చేసుకొని విలువైన సమయం వృథా కాకుండా కాపాడుకోవాలన్నారు.

అమరేశ్వరునికి విరాళం



అమరావతి : అమరేశ్వరాలయంలో జరిగే నిత్యాన్నదానానికి గురువారం గుంటూరుకు చెందిన వనమా పూర్ణచంద్రరావు లక్ష రూపాయలు విరాళంగా ఇచ్చారు. ఆలయంలో పూజల అనంతరం ఈవో వేమూరి గోపీనాథ శర్మకు నగదును అందజేశారు.

వృత్తికి ఉపకారం



జగనన్న చేదోడు చెక్కును లబ్ధిదారులకు అందజేస్తున్న కలెక్టర్ వేణుగోపాల్‌రెడ్డి, ఎమ్మెల్యే మద్దాళి గిరిధర్ తదితరులు

- చిరు వ్యాపారులకు చేదోడు
- కలెక్టర్ ఎం.వేణుగోపాల్‌రెడ్డి
- జగనన్న చేదోడు నాలుగో విడత నిధుల విడుదల
- జిల్లాలో 8,513 లబ్ధిదారులకు రూ.8.51 కోట్ల మేర ప్రయోజనం

గుంటూరు వెస్ట్: పేదల సంక్షేమం కోసం రాష్ట్ర ప్రభుత్వం నిరంతరం శ్రమిస్తోందని కలెక్టర్ ఎం.వేణుగోపాల్‌రెడ్డి పేర్కొన్నారు. గురువారం కర్నూలు జిల్లా ఎమ్మిగనూరు నుంచి ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి జగనన్న చేదోడు నాలుగో విడత నిధుల విడుదలను బటన్ నొక్కి ప్రారంభించారు. ఈ కార్యక్రమాన్ని కలెక్టరేట్ నుంచి కలెక్టర్, ప్రజాప్రతినిధులు, లబ్ధిదారులు వర్చువల్ విధానంలో వీక్షించారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ రజకులు, నాయీబ్రాహ్మణులు, టైలర్స్ కోసం నాలుగేళ్లుగా ఒక్కొక్కరికి రూ.10 వేలు చొప్పున ప్రభుత్వం విడుదల చేస్తున్నట్టు వివరించారు. ఈ ఏడాది జిల్లాలో 8,513 మంది లబ్ధిదారులకు రూ.8.51 కోట్ల మేర ప్రయోజనం కలుగుతోందని వెల్లడించారు. ఈ పథకం ద్వారా నాలుగేళ్లలో ఇప్పటివరకు జిల్లాలోని లబ్ధిదారులకు రూ.37.48 కోట్ల మేర లబ్ధి చేకూర్చినట్టు చెప్పారు. ఎమ్మెల్యే మద్దాళి గిరిధర్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి ఇచ్చిన అన్ని హామీలనూ క్రమం తప్పకుండా నెరవేరుస్తున్నారని పేర్కొన్నారు. కరోనాలాంటి కష్టకాలంలోనూ సంక్షేమ పథకాలు ఆపలేదన్నారు. ఈ ప్రభుత్వం బీసీలకు వెన్నుదన్నుగా నిలుస్తోందని స్పష్టం చేశారు. అనంతరం కలెక్టర్, గిరిధర్, ఆప్కో మాజీ చైర్మన్ గంజి చిరంజీవి, కుమ్మరి, శాలివాహన కార్పొరేషన్ చైర్మన్ మండేపూడి పురుషోత్తం, వృద్ధులు, వికలాంగుల కార్పొరేషన్ చైర్‌పర్సన్ ముంతాజ్ పఠాన్, కృష్ణ బలిజ, పూసల కార్పొరేషన్ చైర్‌పర్సన్ కోలా భవాని, డెప్యూటీ మేయర్ షేక్ సజిల, టూరిజం శాఖ డైరెక్టర్ పఠాన్ జమీగా బేగం, పఠాన్ షేక్ సైదా, టిడ్కో డైరెక్టర్ కె.నాగేశ్వరి, బీసీ కార్పొరేషన్ ఈడీ దుర్గాభాయి తదితరులు లబ్ధిదారులకు నమూనా చెక్కును అందజేశారు.

మెటీరియల్స్‌కు అప్పు చేయక్కర్లేదు



నేను 25 ఏళ్ల నుంచి టైలరింగ్ వృత్తిలోనే ఉన్నాను. గతంలో మెటీరియల్స్‌కు కొంత అప్పు చేసేదాన్ని. ఇప్పుడు నాకు క్రమం తప్పకుండా ఏటా రూ.10 వేలు వస్తోంది. ఆ మొత్తం పెట్టుబడికి సరిపోతుంది. కుటుంబానికి కొంత ఆర్థిక వెసులుబాటు లభిస్తుంది. మాకు జగనన్న విద్యా దీవెన కూడా వస్తోంది.

– ఆర్.లక్ష్మి, గుంటూరు

సీఎం రుణం తీర్చుకుంటాం



నేను ఇస్త్రీ బండి వేస్తాను. నాకు చాలా పథకాల ద్వారా లబ్ధి చేకూరుతోంది. అమ్మఒడి ద్వారా పిల్లల చదువుల బాధలేదు. చేదోడు ద్వారా వ్యాపారానికి పెట్టుబడి వస్తోంది. డ్వాక్రా రుణాల వడ్డీని ప్రభుత్వమే కడుతోంది. ఇంటి పట్టా కూడా వచ్చింది. మా లాంటి బీసీలకు ముఖ్యమంత్రి అండగా నిలుస్తున్నారు. ఆయన రుణం తీర్చుకుంటాం.

– వి.జానకి, గుంటూరు

సిపాయికి కన్నీటి వీడ్కోలు



వాసు కిషోర్ పార్థివదేహం వద్ద నివాళులర్పిస్తున్న తహసీల్దార్ రవిబాబు, రూరల్ సీఐ శ్రీనివాసరెడ్డి, ఎస్ఐ వెంకటేశ్వర్లు, ఆర్మీ అధికారులు

సైనిక లాంఛనాలతో అంత్యక్రియలు




వాసు కిషోర్ పార్థివదేహం వద్ద సైనిక వందనం చేస్తున్న ఆర్మీ జవాన్లు

తెనాలిరూరల్: మిలటరీ ట్రక్కుకు జరిగిన ప్రమాదంలో గాయపడి మృతి చెందిన గుంటూరు జిల్లా తెనాలి మండలం ఖాజీపేటకు చెందిన సిపాయి చిట్టిమడుగుల వాసుకిషోర్‌కు కుటుంబసభ్యులు, బంధువులు, గ్రామస్తులు కన్నీటి వీడ్కోలు పలికారు. ఉత్తరాఖండ్ చంపత్ బెటాలియన్‌లో సిపాయిగా పని చేస్తున్న వాసు కిషోర్ ఈనెల 1న మిలటరీ ట్రక్కుకు జరిగిన ప్రమాదంలో తీవ్రంగా గాయపడి, లక్నోలోని వైద్యశాలలో చికిత్స పొందుతూ 17న మృతి చెందిన సంగతి తెలిసిందే. మృతదేహాన్ని విమానంలో గురువారం హైదరాబాద్‌కు తరలించిన ఆర్మీ అధికారులు అక్కడి నుంచి రోడ్డు మార్గాన వాసుకిషోర్ స్వస్థలమైన ఖాజీపేటకు సాయంత్రం 5.55 గంటలకు ప్రత్యేకంగా అలంకరించిన మిలటరీ వాహనంలో తీసుకువచ్చారు. గ్రామంలోని అతని ఇంటివద్ద మృతదేహాన్ని ఉంచి సైనిక లాంఛనాలను జరిపారు. తహసీల్దార్ రవిబాబు, రూరల్ సీఐ కె.శ్రీనివాసరెడ్డి, ఎస్ఐ సీహెచ్.వెంకటేశ్వర్లు అక్కడికి చేరుకుని వాసుకిషర్ పార్థివదేహానికి నివాళులర్పించారు. అనంతరం రాత్రి ఏడు గంటల ప్రాంతంలో అంత్యక్రియలు జరిపారు. వాసుకిషర్‌ను కడసారి చూసేందుకు బంధువులు, గ్రామస్తులు పెద్ద ఎత్తున తరలివచ్చారు. గ్రామం నుంచి బంధువులు విజయవాడ–చెన్నై జాతీయ రహదారి వరకు ర్యాలీగా వెళ్లి మిలటరీ వాహనాన్ని తోడ్కొని వచ్చారు. వాసుకిషోర్ మృతదేహం రావడంతో గ్రామంలో విషాదం నెలకొంది. కుటుంబ సభ్యులు, బంధువులు, స్నేహితులు తమ ఆప్తుడికి కన్నీటి వీడ్కోలు పలికారు.

23న విజ్ఞాన్ యూనివర్సిటీ 11వ స్నాతకోత్సవం

- ముగ్గురికి గౌరవ డాక్టరేట్లు
- 1.800 మంది విద్యార్థులకు డిగ్రీలు



ఆహ్వాన పత్రికలను విడుదల చేస్తున్న వీసీ నాగభూషణ్

చేబ్రోలు: గుంటూరు జిల్లా వడ్లమూడి విజ్ఞాన్ యూనివర్సిటీ 11వ స్నాతకోత్సవాన్ని 23వ తేదీన నిర్వహిస్తున్నట్లు వైస్ చాన్స్‌లర్ పి.నాగభూషణ్ తెలిపారు. చేబ్రోలు మండలం వడ్లమూడి విజ్ఞాన్ యూనివర్సిటీలో గురువారం స్నాతకోత్సవ ఆహ్వాన పత్రికలను విడుదల చేశారు. ఈ సందర్భంగా వీసీ నాగభూషణ్ మాట్లాడుతూ 23న జరిగే స్నాతకోత్సవానికి ముఖ్య అతిథిగా సెంట్రల్ ఫైనాన్స్, కార్పొరేట్ అఫైర్స్ మినిస్టర్ నిర్మలా సీతారామన్, గౌరవ అతిథులుగా హైదరాబాద్‌లోని అనంత్ టెక్నాలజీస్ ఫౌండర్ సుబ్బారావు పావులూరి, హైదరాబాద్‌లోని విమ్‌టా ల్యాబ్స్ లిమిటెడ్ ఎగ్జిక్యూటివ్ చైర్మన్ ఎస్పీ వాసిరెడ్డి, ఇండియన్ చెస్ ప్లేయర్ కోనేరు హంపి హాజరవుతున్నారని తెలిపారు. స్నాతకోత్సవం సందర్భంగా 1,800 మందికి డిగ్రీలు, 24 మంది విద్యార్థులకు బంగారు పతకాలు అందజేస్తామని వివరించారు. వివిధ విభాగాలలో అద్భుత ప్రతిభ చూపిన విద్యార్థులకు ప్రత్యేక బహుమతులు ఇస్తున్నట్లు వెల్లడించారు.

ముగ్గురికి గౌరవ డాక్టరేట్లు

వివిధ రంగాలలో విశేష కృషి చేసిన ముగ్గురు ప్రముఖులకు గౌరవ డాక్టరేట్‌లను ప్రదానం చేయనున్నట్లు నాగభూషణ్ తెలిపారు. అనంత్ టెక్నాలజీస్ ఫౌండర్ సుబ్బారావు పావులూరి, హైదరాబాద్‌లోని విమ్‌టా ల్యాబ్స్ లిమిటెడ్ ఎగ్జిక్యూటివ్ చైర్మన్ ఎస్పీ వాసిరెడ్డి, హైదరాబాద్‌లోని ఇండియన్ చెస్ ప్లేయర్ కోనేరు హంపిలు గౌరవ డాక్టరేట్‌లు అందుకోనున్నారు. స్నాతకోత్సవంలో విజ్ఞాన్ విద్యాసంస్థల అధినేత లావు రత్తయ్య తదితరులు పాల్గొంటారని తెలిపారు.

ప్రియురాలితో లాడ్జిలో దొరికిన కానిస్టేబుల్

రెండ్‌హ్యాండెడ్‌గా పట్టుకున్న భార్య

గుంటూరు రూరల్: ఓ కానిస్టేబుల్ ప్రియురాలితో లాడ్జిలో ఉండగా అతడి భార్య రెడ్‌హ్యాండెడ్‌గా పట్టుకుంది. పనిచేస్తున్న స్టేషన్‌లోనే అతడిని ముద్దాయిగా నిలబెట్టింది. ఈ ఘటన గురువారం నల్లపాడు పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగింది. నల్లపాడు పోలీసుల కథనం ప్రకారం.. నాదెండ్ల గ్రామానికి చెందిన కత్తి శ్రీనివాసరావు నల్లపాడు పోలీస్ స్టేషన్‌లో కానిస్టేబుల్‌గా పనిచేస్తున్నాడు. అదే గ్రామానికి చెందిన దివ్యతో అతనికి 2016లో పెళ్లయింది. వీరికి ఓ బాబు. ఇద్దరి మధ్యన వివాదాలు తలెత్తడంతో దివ్య పుట్టింటికి వెళ్లింది. దీంతో శ్రీనివాసరావు రెండు రోజులుగా నల్లపాడులోని యాపిల్ లాడ్జిలో రూం తీసుకుని తన ప్రియురాలితో కలిసి ఉంటున్నాడు. ఈ విషయం తెలిసిన దివ్య మీడియాను, పోలీసులను వెంట తీసుకుని ఆ లాడ్జికి వెళ్లింది. విషయం తెలిసిన శ్రీనివాసరావు ప్రియురాలితో కలిసి రూం తలుపులు తీయకుండా భీష్మించుకు కూర్చున్నాడు. సుమారు గంట తరువాత చేసేదిలేక తలుపులు తీయటంతో దివ్య అందరి ముందే ఇద్దరికీ దేహశుద్ధి చేసింది. మీడియా, పోలీసుల ఎదుట భర్త రాసలీలల బండారం బయటపెట్టింది. అనంతరం నల్లపాడు పోలీసులు అతడిని అదుపులోకి తీసుకుని విచారించి ఇద్దరూ మేజర్‌లే కావటంతో హెచ్చరించి వదిలివేశారు. ఇద్దరు మేజర్లు ఇష్టంతో కలిసి ఉండొచ్చని సుప్రీంకోర్టు గతంలో ఇచ్చిన తీర్పు మేరకు కానిస్టేబుల్‌ను వదిలివేసినట్లు పోలీసులు తెలిపారు. దీంతో దివ్య నాదెండ్ల పోలీస్ స్టేషన్‌లో భర్తపై ఫిర్యాదు చేసినట్లు సమాచారం.



తెనాలి వాసవీ కన్యకాపరమేశ్వరి గుడిలో అమ్మ ధనలక్ష్మిగా కటాక్షించారు. రూ.65 లక్షల కరెన్సీ నోట్లతో అందంగా అలంకృతులయ్యారు. - తెనాలిటౌన్

క్లుప్తంగా

గుంటూరు ఆర్డీఓగా శ్రీకర్

గుంటూరు వెస్ట్: గుంటూరు రెవెన్యూ డివిజనల్ అధికారిగా పి.శ్రీకర్ నియమితులయ్యారు. ప్రస్తుత ఆర్డీఓ ఎం.ప్రభాకర రెడ్డిని సాధారణ పరిపాలనకు బదిలీ చేశారు. గురువారం రాష్ట్ర ప్రభుత్వం డిప్యూటీ కలెక్టర్ స్థాయి అధికారులను 60 మందిని వివిధ స్థానాలకు బదిలీ చేస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. దేశిరెడ్డి నాగజ్యోతిని గుంటూరు సివిల్ సప్లయిస్ విజిలెన్స్ విభాగం డిప్యూటీ కలెక్టర్‌గానూ, జీవీ రమాకాంత్ రెడ్డిని గురజాల ఆర్డీఓగా బదిలీ చేశారు.

కీర్తి గడించిన పుత్రుడి వల్లే తల్లిదండ్రులకు గౌరవం



పాత గుంటూరు: జన్మనిచ్చిన తల్లిదండ్రులకు నిజమైన గౌరవం కీర్తి గడించిన పుత్రుడి వల్ల మాత్రమే దక్కుతుందని పద్మశ్రీ డాక్టర్ గరికపాటి నరసింహారావు అన్నారు. శ్యామలానగర్ శ్రీ సంతోషిమాత దేవాలయం ప్రాంగణంలో వేద పరిషత్ స్వర్ణోత్సవాల్లో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని ఆదిశంకరుల అద్వైతామృతత్త్వముపై ప్రవచనం చేశారు. జగత్తులోని తత్త్వాలు సమగ్రంగా పరిశీలించి, అద్వైత తత్త్వాన్ని ప్రతిపాదించినట్లు చెప్పారు. సాగర ఘోష కావ్యంలో శంకరుని తత్త్వాన్ని అడుగడుగున స్పృశించినట్లు పేర్కొన్నారు. జీవ సమానత్వమే అద్వైత మూలమని చెప్పారు. మమకార బంధాలు విముక్తి చెందటానికి అద్వైత తత్త్వం దోహదపడుతుందన్నారు. కార్యక్రమంలో గబ్బిట శివరామ కృష్ణప్రసాద్, సాహితీ ప్రియులు, వేదాభిమానులు పాల్గొన్నారు.

సాక్షి ఉద్యోగ అవకాశాలు
ప్రతి మంగళ, శుక్రవారములలో

WANTED
POLAR BEAR®
THE ICE CREAM SUNDAE ZONE
- Store Manager
- Asst. Store Manager
- Team Training Leaders
- Senior Guest Service Associate
- Trainee Guest Service Associate

Location : Guntur
91 99856 66576

ఉద్యోగంతోపాటు సేవా కార్యక్రమాలు చేపట్టాలి

కలెక్టర్ ఎం వేణుగోపాల్ రెడ్డి

పాత గుంటూరు: ఉద్యోగులు తమ ఉద్యోగ బాధ్యతలతో పాటు సమాజంలో పేదలను ఆదుకునేందుకు సహాయాన్ని అందించే ప్రక్రియలో కూడా పాల్గొనాలని జిల్లా కలెక్టర్ ఎం.వేణుగోపాల్ రెడ్డి పిలుపునిచ్చారు. గురువారం నగరంపాలెంలోని సెంట్రల్ జీఎస్టీ కార్యాలయంలో బాక్స్ అఫ్ కైండ్‌నెస్ ప్రారంభ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ఎం. వేణుగోపాల్ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొని జీఎస్టీ కమిషనర్ సాధు నరసింహారెడ్డితో కలసి ప్రారంభించారు. బాక్స్ అఫ్ కైండ్‌నెస్ కార్యక్రమం ద్వారా సేకరించిన పాత వస్తువులు, పాత బొమ్మలు, పుస్తకాలు, ఎలక్ట్రానిక్ వస్తువులు, బట్టలు, ఇతర పునర్వినియోగ వస్తువులు అనాధాశ్రమాలు, వృద్ధాశ్రమాలు, నిరుపేదలకు అందించేందుకు చేపట్టిన ఈ కార్యక్రమం అభినందనీయమని కలెక్టర్ అన్నారు. కలెక్టర్ ఎం. వేణుగోపాల్ రెడ్డి మొదటిగా పుస్తకాలు, పెన్నులు, బట్టలను స్వచ్ఛందంగా డొనేట్ చేశారు. జీఎస్టీ కమిషనర్ సాధు నరసింహ రెడ్డి మాట్లాడుతూ భారత ప్రభుత్వం మేరీ లైఫ్ మేరా స్వచ్ షెహర్ క్యాంపెన్‌ను ప్రారంభించిన నేపథ్యంలో అందుకు ప్రేరితులై (రెడ్యూజ్, రీయూజ్, రీసైకిల్) కేంద్రాల ఏర్పాటు ద్వారా పునర్వినియోగ వస్తువుల సేకరణ చేపట్టడం జరుగుతుందన్నారు. పర్యావరణ పరిరక్షణపై కూడా అవగాహన కలుగుతుందన్నారు. ఈ కేంద్రాల ద్వారా సేకరించిన వస్తువులను అక్టోబర్ చివరి వారంలో పంపిణీ చేయబడుతుందని తెలిపారు. కొంత స్వార్థ స్వభావం వీడితే సమాజంలోని పేదలకు మరింత మెరుగైన సహాయం అందిచవచ్చని తెలిపారు. కార్యక్రమంలో జీఎస్టీ జాయింట్ కమిషనర్లు రామకృష్ణ బి.లక్ష్మీనారాయణ, ఉపేంద్ర కుమార్ ధవ్, గెజిటెడ్ అధికారుల జాతీయ ఉపాధ్యక్షులు జి. శ్రీనివాస రెడ్డి, అసిస్టెంట్ కమిషనర్లు రవి కుమార్, సీతారామరాజు, పాండురంగా రావు, సిబ్బంది పాల్గొన్నారు.



పుస్తకాలు, పెన్నులు డొనేట్ చేసిన కలెక్టర్ వేణుగోపాల్ రెడ్డి

జనసేన కార్యకర్తల అత్యుత్సాహం

- వైఎస్సార్‌సీపీ జెండా పీకి వారి జెండా ఏర్పాటు
- అడిగిన వారిపై దాడి

తాడేపల్లిరూరల్: స్థానిక చిర్రావూరులో జనసేన కార్యకర్తలు అత్యుత్సాహం చూపించి వైఎస్సార్‌సీపీ జెండాను పీకివేసి జనసేన జెండాను ఎగురవేసి, వైఎస్సార్‌సీపీ కార్యకర్తలపై దాడిచేసిన సంఘటనపై వైఎస్సార్‌సీపీ నాయకులు తీవ్రంగా ఆగ్రహం వ్యక్తం చేశారు. జరిగిన ఈ సంఘటనపై తాడేపల్లి పోలీస్ స్టేషన్‌లో గురువారం ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా చిర్రావూరు వైఎస్సార్‌సీపీ అధ్యక్షులు, ఇప్పటం ప్రాథమిక వ్యవసాయ పరపతి సంఘం చైర్‌పర్సన్ మేకల సాంబశివరావు మాట్లాడుతూ చిర్రావూరు సెంటర్‌లో మాజీ ఎమ్మెల్యే వంగవీటి మోహనరంగా విగ్రహ దిమ్మె వద్ద వైఎస్సార్‌సీపీ రంగులతో జెండా స్తంభం ఉందని, ఈ జెండా స్తంభానికి ఎప్పుడూ జెండా ఎగురుతూ ఉండేది. ఆ జెండాను గురువారం రాత్రి చిర్రావూరు గ్రామానికి చెందిన జనసేన కార్యకర్తలు ధూళిపూడి మణికంఠ, పోకం శివశంకర్, పోకల రాజేష్, తోట నవీన్, యడ్లపల్లి నవీన్ మరికొంతమంది వైఎస్సార్ సీపీ జెండాను పీకివేసి జనసేన పార్టీ జెండాను ఎగురవేశారని అక్కడే ఉన్న వైఎస్సార్‌సీపీకి చెందిన వీరిశెట్టి సాంబశివరావు, బోయిన కోటేశ్వరరావు, నారంశెట్టి గోపీ మరికొంతమంది జనసేన కార్యకర్తలను ప్రశ్నించగా మా ఇష్టం వచ్చినట్లు చేస్తాం.. మమ్మల్ని ఎవడురా ఆపేది అంటూ అక్కడ ఉన్న కర్రలతో వైఎస్సార్‌సీపీ కార్యక్తలపై దాడి చేశారు. ప్రశాంతంగా ఉన్న ప్రాంతంలో జనసేన కార్యకర్తలు గొడవలు పెట్టుకునేందుకు ఇలాంటి చర్యలకు పాల్పడుతున్నారని, ఇటువంటి వారిపై పోలీసులు కఠినంగా చర్యలు తీసుకోవాలని, గ్రామంలో ఎటువంటి అల్లర్లు జరగకుండా ఉండాలనే ఉద్దేశ్యంతో పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశామని, మరోసారి ఇలాంటి సంఘటనలు జరగకుండా జనసేన కార్యకర్తలపై చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు.

యార్డులో 27,401 బస్తాల మిర్చి విక్రయం

కొరిటిపాడు (గుంటూరు): గుంటూరు మార్కెట్ యార్డుకు గురువారం 26,510 మిర్చి బస్తాలు రాగా, గత నిల్వలతో కలిపి ఈ-నామ్ విధానం ద్వారా 27,401 బస్తాలు అమ్మకాలు జరిగాయి. నాన్ ఏసీ కామన్ రకం 334, నంబర్-5, 273, 341, 4884, సూపర్-10 రకాల మిర్చి సగటు ధర రూ.10,000 నుంచి రూ.23,500 వరకు పలికింది. నాన్ ఏసీ ప్రత్యేక రకం తేజ, బాడిగ, దేవనూరు డీలక్స్ రకాల మిర్చి సగటు ధర రూ.9,500 నుంచి 26,000 వరకు లభించింది. ఏసీ కామన్ రకం క్వింటాలుకు రూ.10,000 నుంచి రూ.23,000 వరకు పలికింది. ఏసీ ప్రత్యేక రకాల మిర్చికి రూ.10,500 నుంచి 25,000 వరకు లభించింది. తాలు రకం మిర్చికి రూ.6,000 నుంచి రూ.14,500 వరకు ధర పలికింది.

అమ్మకాలు ముగిసే సమయానికి యార్డులో ఇంకా 8,221 బస్తాల మిర్చి నిల్వ ఉన్నట్లు యార్డు ఉన్నత శ్రేణి కార్యదర్శి ఐ.వెంకటేశ్వరరెడ్డి తెలిపారు.

సమన్వయంతో నీటి వృథా అరికట్టాలి

ఇరిగేషన్ ఎస్ఈ ఉమామహేశ్వరరావు

తెనాలిటౌన్: రైతులందరూ సమన్వయం పాటించి నీటిని వృధా చేయకుండా పొలాలకు నీరు పెట్టుకోవాలని ఇరిగేషన్ శాఖ ఎస్ఈ ఉమామహేశ్వరరావు తెలిపారు. రూరల్ మండలంలోని హాఫ్‌పేట, ఖాజీపేట, కొలకలూరు గ్రామాల్లో సాగులో ఉన్న వరి పొలాలను వ్యవసాయశాఖ, ఇరిగేషన్‌శాఖ అధికారులు సందర్శించారు. వరి పొలాలకు నీరు అందక ఎండిపోతున్న తరుణంలో రైతులు ఆందోళన చేస్తున్న నేపథ్యంలో అధికారులు పొలాలను పరిశీలించారు. రైతులతో అధికారులు మాట్లాడారు.

జిల్లా వ్యవసాయాధికారి నున్నా వెంకటేశ్వర్లు మాట్లా డుతూ పొలాలకు నీరు అందక పంటలు దెబ్బతినే అవకాశాలు కనిపిస్తున్నాయని తెలిపారు. ఇరిగేషన్‌శాఖ అధికారుల సహాయంతో సత్వరమే చర్యలు తీసు కోవడం జరుగుతుందన్నారు. ఎస్ఈ ఉమామహేశ్వరరావు మాట్లాడుతూ హాఫ్‌పేట, ఖాజీపేట, కొలకలూరులోని వరి పొలాలకు నీరు అందించే ప్రయత్నం ప్రారంభించారని తెలిపారు.

రైతులు సమన్వయంగా ఉండాలని కోరారు. వీలైనంత వరకు చివరి పొలం వరకు నీరు అందిస్తామని తెలిపారు. రైతులు సమన్వయం పాటించి నీరు పెట్టుకునే వారే పెట్టుకోకుండా ఇతరులకు అవకాశం అందించి సహకరించాలని కోరారు. కార్యక్రమంలో ఇరిగేషన్ ఈఈ మల్లికార్జున, డీఈలు ప్రసాద్, అనిల్ కుమార్, ఏఈలు విద్యావతి, మండల వ్యవసాయాధికారి జి.ప్రేమ్‌సాగర్, వీఏఏలు నాగేంద్రకుమార్, శివతేజ, ఏఈవో జి.మోహన్, రైతులు పాల్గొన్నారు.



వరి పొలాలను పరిశీలిస్తున్న వ్యవసాయ, ఇరిగేషన్ అధికారులు

వృద్ధుడి ప్రాణాలు తీసిన భూ వివాదం

చేబ్రోలు: భూ వివాదంలో జరిగిన సంఘటన దృష్టిలో ఉంచుకొని వృద్ధుడిని హత్య చేసిన సంఘటన మండల పరిధిలోని వేజండ్ల గ్రామంలో జరిగింది. మృతుడి కుటుంబసభ్యులు తెలిపిన వివరాల ప్రకారం వేజండ్ల గ్రామానికి చెందిన వ్యవసాయ కుటుంబానికి చెందిన కొండా రామకృష్ణారెడ్డి (68) అదే గ్రామానికి చెందిన యర్రంరెడ్డి అంకిరెడ్డికి మధ్య కొంతకాలంగా భూ వివాదం ఉంది. 2006 సంవత్సరంలో మృతుడు రామకృష్ణారెడ్డి, యర్రంరెడ్డి అంకిరెడ్డి, పఠాన్ సత్తార్‌లు ముగ్గురు కలిసి వేజండ్ల గ్రామంలో 3.91 ఎకరాల భూమిని కొనుగోలు చేశారు. అప్పటి నుంచి ముగ్గురు కలిసి జాయింట్‌గా సాగు చేసుకుంటున్నారు. కొద్ది సంవత్సరాలుగా వీరిమధ్య మనస్పర్థలు ఏర్పడ్డాయి. భూ పంపిణీలో అభిప్రాయబేధాలు ఏర్పాడ్డాయి. దీనిపై కోర్టులో దావా వేయటంతో న్యాయస్థానంలో విచారణ జరుగుతున్నది. ఈ సంఘటన నేపథ్యంలో రెండు రోజుల క్రితం రామకృష్ణారెడ్డి, అంకిరెడ్డి ఘర్షణ పడ్డారు. అంకిరెడ్డి ట్రాక్టర్‌తో పొలం పనులు చేశాడు. బుధవారం రామకృష్ణారెడ్డి పొలం పనుల కోసం సైకిల్‌పై ఇంటి నుంచి బయలుదేరి వెళ్లాడు. గ్రామంలోని దద్దనం సెంటర్ నుంచి బొమ్మగుంట డొంక ప్రాంతంలోకి వెళ్లే సమయంలో అంకిరెడ్డి ట్రాక్టర్‌తో సైకిల్‌పై ఉన్న రామకృష్ణారెడ్డిని ఢీ కొట్టడంతో మృతి చెందాడు.

మృతుని భార్య కొండా అలివేలమ్మ ఫిర్యాదు మేరకు పొన్నూరు రూరల్ సీఐ రాంబాబు కేసు దర్యాప్తు చేస్తున్నారు. పోస్టుమార్టం అనంతరం మృతదేహాన్ని కుటుంబసభ్యులకు అందజేశారు.



సంఘటనా స్థలాన్ని పరిశీలిస్తున్న పొన్నూరు రూరల్ సీఐ రాంబాబు

యార్డుకు వరుస సెలవులు

కొరిటిపాడు (గుంటూరు వెస్ట్): విజయదశమి పర్వదినం సందర్భంగా గుంటూరు మార్కెట్ యార్డుకు వరుసగా సెలవులు వచ్చాయి. శని, ఆదివారాలు సాధారణ సెలవులు ఉండటంతో, సోమ, మంగళవారాలు రాష్ట్ర ప్రభుత్వం మిర్చి యార్డుకు సెలవులు ప్రకటించిందని మార్కెట్ యార్డు ఉన్నత శ్రేణి కార్యదర్శి ఐ.వెంకటేశ్వరరెడ్డి తెలిపారు. ఈనెల 25వ తేదీ బుధవారం నుంచి యార్డులో యధావిధిగా క్రయ, విక్రయాలు కొనసాగుతాయని వెల్లడించారు. రైతులు సెలవు రోజుల్లో యార్డుకు మిర్చి బస్తాలు తీసుకు రావద్దని ఆయన విజ్ఞప్తి చేశారు.

SATTENAPALLE MUNICIPALITY: SATTENAPALLE
e - Procurement Tender Notice

Tender Notice No.21/2023-24/E1/SAPMPLTY, Dt.19-10-2023

1	No. of works	2.00 Nos.
2	Total Value of Works	194.00 Lakhs
3	Bid Document Download Starting Date	20/10/2023 11:00 AM
4	Bid Document Download End Date	06/11/2023 2:00 PM
5	Last Date & Time for receipt of bids	06/11/2023 3:00 PM
6	Bid Opening Date	06/11/2023 4:00 PM

Further details can be seen @ e-Procurement market place at www.tender.apeprocurement.gov.in

Sd/-Commissioner, SATTENAPALLE MUNICIPALITY : SATTENAPALLE

SBI **స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా**
స్ట్రెస్డ్ అసెట్స్ మేనేజ్‌మెంట్ బ్రాంచ్ (SAMB-II), హైదరాబాద్
డి.నం.3-4-1013/A, 1వ అంతస్తు, కమ్యూటర్ ఎమినిటీ సెంటర్ (CAC) TSRTC బస్‌స్టేషన్, కాచిగూడ, హైదరాబాద్ - 500027. ఫోన్ నెం.: 040-29807791. ఇ-మెయిల్: sbi.18359@sbi.co.in

స్థిరాస్తి అమ్మకం కోసం అమ్మకం ప్రకటన
(సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్‌లోని రూల్ 8(6) క్రింద)

సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002 లోని రూల్ 8(6)కు నిబంధనలతో చదువబడు సెక్యూరిటైజేషన్ అండ్ రీ-కన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 క్రింద స్థిరాస్తుల అమ్మకం కోసం ఇ-వేలం అమ్మకం ప్రకటన.
సెక్యూర్డ్ క్రెడిటార్‌కు తాకట్టుపెట్టిన/ తనఖాపెట్టిన దిగువ వివరించిన స్థిరాస్తి స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, సెక్యూర్డ్ క్రెడిటార్ యొక్క అధీకృత అధికారిచే లాభనప్రాయంగా / భౌతికంగా స్వాధీనతలోకి తీసుకోబడినదని, రుణగ్రహీత: మెసర్స్ సత్య కన్‌స్ట్రక్షన్స్ ప్రైవేట్ లిమిటెడ్ మరియు 1) శ్రీ మద్దిరాల సాంబశివరావు, 2) శ్రీ పోపూరి సత్యనారాయణ, 3) శ్రీ మద్రి నాగరాజ కుమార్, 4) శ్రీమతి మద్రి నాగేశ్వరి, 5) శ్రీ మద్రి సతీష్‌బాబు మరియు 6) శ్రీ అలపాటి అనిల్ కుమార్‌ల నుండి సెక్యూర్డ్ క్రెడిటార్‌కు బకాయి ఉన్న మొత్తం 19.10.2023 నాటికి రూ.16,86,33,288/- (పదహారు కోట్ల ఎనభైఆరు లక్షల ముప్పై మూడు వేల రెండు వందల ఎనభై ఎనిమిది రూపాయలు మాత్రమే)లను రాబట్టుకొనుటకు సదరు అస్తి "ఎక్కడ ఎలా ఉన్నది అక్కడ అలాగే", "ఉన్నది ఉన్నట్లుగా" మరియు "అక్కడ ఏమున్నదో అదే" విధంగా 08.11.2023న విక్రయించబడునని సాధారణ ప్రజలకు మరియు ముఖ్యంగా రుణగ్రహీతలకు మరియు గ్యారంటార్లకు ఇందుమూలంగా నోటీసు ఇవ్వడమైనది. రిజర్వ్ ధర, బయానా మొత్తం వివరాలు మరియు తెలిసిన తాకట్టు రుణభారాలతో అస్తుల సంక్షిప్త వివరణ దిగువ తెలియచేయబడినవి.

అస్తి వివరణ
అస్తి ఐడి: SBIN200039556371
సేల్ డీడ్ నం.4414 ఆఫ్ 2007, తేది: 30.07.2007 ప్రకారం శ్రీ పోపూరి సత్యనారాయణకు చెందిన గుంటూరు జిల్లా, పెదకాకాని ఉప జిల్లా, పెదకాకాని గ్రామ పంచాయతీ ఏరియా, పెదకాకాని గ్రామంలోని డి.నం.750/1లో గుంటూరు NH-5 ప్రక్కన నంబూరు రైల్వే స్టేషన్ సమీపాన పెదకాకాని వద్ద 702.49 చ.గ. లేదా 587.37 చ.మీ. విస్తీర్ణం గల సైట్ అస్తి యావత్తు మరియు సరిహద్దులు దిగువ విధంగా ఉన్నాయి: తూర్పు: NH-5 రోడ్, దక్షిణం: షేక్ నన్నే సాహెబ్‌కు చెందిన భూమి, పశ్చిమం: రైల్వే సరిహద్దు గోడ, ఉత్తరం: షేక్ నన్నే సాహెబ్‌కు చెందిన భూమి.
డాక్యుమెంట్ నం.4414 ఆఫ్ 2007 ప్రకారం విస్తీర్ణం 968 చ.గజాలు అని గమనించవలెను. అయితే రోడ్డు విస్తరణ కారణంగా ప్రభుత్వ అధికారులు కొంత విస్తీర్ణాన్ని సేకరించారు. అందువలన వాస్తవ విస్తీర్ణం అంటే 702.49 చ.గ. లేదా 587.37 చ.మీ. మేము వేలం కొరకు ఉంచుతున్నాము.

రిజర్వు ధర: రూ. 93,00,000.00 బయానా: 9,30,000.00
బిడ్ ఇంక్రిమెంట్: రూ. 1,00,000/- వేలం సమయం: మ.12.00 గం. నుండి మ.01.00 గం. ముగిసేంత వరకు ప్రతి బిడ్ కొరకు 10 నిమిషాల ఆటో పొడిగింపుతో

గమనిక: 1) అస్తి యొక్క భౌతిక స్వాధీనతను బ్యాంకు చేపట్టింది. 2) గ్రామ పంచాయతీ పన్నులు/ మున్సిపల్ పన్నులు/ అస్తి పన్నులు/ నీటి పన్నులు/ విద్యుత్ బిల్లు/ ఏదైనా ఇతర చట్టబద్దమైన బకాయిలను గెలుపొందిన బిడ్డరు భరించాలి. కాగోరు కొనుగోలుదారులు బిడ్లు దాఖలు చేసే ముందు పైన తెలిపిన విషయంలో తమ స్వంత విచారణలు చేసుకోవలసిందిగా సూచించబడుచున్నారు. 3) "ఆసక్తిగల బిడ్డరు ఇ-వేలం ముగింపునకు ముందు MSTC వద్ద ప్రి-బిడ్ EMD డిపాజిట్ చేయాలి. MSTC బ్యాంక్ అకౌంట్‌లో చెల్లింపు అందిన తర్వాత మరియు ఇ-వేలం వెబ్‌సైట్‌లో అట్టి సమాచారం యొక్క అప్‌డేషన్ చేసిన తర్వాత మాత్రమే బిడ్డరుకు ప్రి-బిడ్ EMD జమ ఇవ్వబడును దీనికి బ్యాంకింగ్ ప్రక్రియ ప్రకారం కొంత సమయం పడుతుంది మరియు అందువలన బిడ్డర్లు తమ స్వప్రయోజనం మేరకు చివరి నిమిషంలో ఏవైనా సమస్యలను నివారించేందుకు తగినంత ముందుగా ప్రి-బిడ్ EMD మొత్తాన్ని దాఖలు చేయాల్సిందిగా సూచించబడుచున్నారు".
4) అస్తుల వివరాలు మరియు ఏవేని స్పష్టీకరణల కోసం కాగోరు బిడ్డర్లు సెల్ నం: 86888 51234, 78931 12202, 94405 48447 లలో సంప్రదించగలరు.
అమ్మకం యొక్క సవివరమైన నియమనిబంధనల కోసం స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా సెక్యూర్డ్ క్రెడిటార్ వెబ్‌సైట్ https://bank.sbi/www.sbi.co.in మరియు సర్వీస్ ప్రొవైడర్ వెబ్‌పోర్టల్ https://www.mstcecommerce.com/auctionhome/ibapi/index.jspలో కూడా ఏర్పాటు చేసిన లింకును రిఫర్ చేయండి.

తేది: 19.10.2023, ప్రదేశం: హైదరాబాద్ — సం/- అధీకృత అధికారి, స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

సాక్షి క్లాసిఫైడ్స్

AUTO MOBILE

VEHICLES FOR SALE
■ టాటా 2518, 2020/2021 మోడల్ ఎసి కంటెయినర్ లారీలు అమ్మబడును. సంప్రదించండి. ఫోన్: 93921 21613 / 93462 22352

EDUCATION

ADMISSIONS
■ Spot Admi: B.Com Comp app, History, Econ Spec Eng, PLNM, Degree College, Opp: ANU Free: MS.Office 1st yr, Web Tech 2nd, Digitalization 3rd yr. ✆ 9642656449
■ Spot Admi: B.Sc Com - Sci or Electronics, BBA, PLNM Degree College, Opp: ANU Free: Python/ MS.Office 1st yr, Web Tech 2nd, JAVA 3rd yr. ✆ 9642656449

REAL ESTATE

FLAT FOR SALE
■ గుంటూరు సిటీ నగరాలు బాలాజీనగర్ 14వలైను, ID హాస్పిటల్ వెనుక, నూతనంగా నిర్మించిన వేళాంగిణి మాత ఎన్‌క్లేవ్ నందు 2 Bhk (1090 sft) ఉత్తరం ఫేసింగ్ 3Bhk (1493 sft) తూర్పు ఫేసింగ్ ఫ్లాట్స్ కారు పార్కింగ్‌తో సహా అమ్మకమునకు కలవు. 9701408899, 9640936327
■ గుంటూరు రాజేంద్రనగర్ 1వలైను గోల్డెన్ కళ్యాణమండపం రోడ్‌లోగల శ్రీలక్ష్మీ టీచర్స్ అపార్ట్‌మెంట్ నందు ఫ్లాట్‌నెం.201, 2BR,E/N F, 1175Sft, కారు పార్కింగ్ అమ్మకమునకు కలదు 9866347789, 9440670595
■ వర్షిణ నివాస్ : ఇన్నర్ రింగ్‌రోడ్డు రైల్వే గేటు దగ్గర అత్యంత నాణ్యతతో గార్డెన్ & వాటర్ ఫౌంటెన్‌తో 2BHK ఫుల్ ఫినిష్డ్ లగ్జరీ ఫ్లాట్స్ 38.50 లక్షలకే అమ్మబడును. ఫోన్: 98481 10543, 88855 68086

PLOT FOR SALE
■ 22సెంట్లలో రెండేళ్ళ పెరిగిన 90 ఎర్ర చందనం మొక్కలతో యూనిట్ కొనుగోలుతో దసర నవరాత్రి కి బీసీ బీసీ ఎరుని బంపర్ ఆఫర్ కలదు. ఈ అవకాశం మొదటి 9మందికి మాత్రమే. 9182427784
■ 22 సెంట్లు 6.50 లక్షలకే (దసరా ఆఫర్) ప్రకాశంజిల్లా, ముండ్లమూరు దగ్గరలో 4 సం.గల ఎర్రచందనం మొక్కలతో పూర్తి డెవలప్‌మెంట్స్, స్పాట్ రిజిస్ట్రేషన్. సంప్ర।। ✆ 79010 92222
■ దసరా Spl Offer : రిజిస్ట్రేషన్ దార్వెస్ ఫ్రీ. ఐంద్రివనం @ అద్దంకి 22 సెంట్స్ 90 మొక్కలతో డ్రిప్ ఇరిగేషన్ సదుపాయంతో ధర కేవలం రూ.7 లక్షలు మాత్రమే. ఫోన్: 89781 62222

SERVICES

BUSINESS OFFER
■ కంపెనీ ప్రొవైడ్ అన్ని రకముల బిజినెస్, ప్రావర్టీ, పర్సనల్, అగ్రికల్చర్, టేకోవర్ కొరకు DSA & ఏజెంట్స్ కావలెను. Salary + Commission. ఫోన్: 8990752820

GOLD FINANCE
■ బంగారం బ్యాంకులలో/ఏ ఇతర ప్రైవేటు సంస్థలలో తాకట్టులో ఉన్నవి విడిపించి ఈ రోజు మార్కెట్ ధర ప్రకారం కొనబడును. (స్పాట్ క్యాష్) (100% జెన్యూన్) ✆ 91699 22299
■ బంగారం బ్యాంకులలో ఇతర ప్రైవేటు సంస్థలలో ఉన్నది విడిపించి ఈ రోజు మార్కెట్ దరకు కొనబడును. (స్పాట్ క్యాష్). సంప్ర।। 7416484247

WANTED
■ Wanted Female Computer Operator, Hospital Billing Experience Female B.Pharmacist /D.Pharmacist Male Nursing staff, House keeping staff. 9030213662, 6302848852
■ బిజినెస్ మేనేజర్స్, ఎగ్జిక్యూటివ్స్ కావలెను. డిగ్రీ, తెలుగు, ఇంగ్లీష్ బాషలపై నైపుణ్యం, 5సం।।ల మార్కెటింగ్ రంగంలో అనుభవం, రెజ్యూములను hoadvtjobs@gmail.comకు పంపగలరు.
■ ప్రముఖ యూట్యూబ్ ఛానెల్‌లో పనిచేయుటకు అనుభవం కల ఎడిటర్స్, ఫొటో షాప్ డిజైనర్స్(M/F) కావలెను. ఆకర్షణీయమైన జీతం కలదు. సంప్ర।। 9502895493
■ గుంటూరు పట్టణములో ఎ.టి అగ్రహారము నందు గృహములో ఉండుటకు వాచ్‌మెన్ కుటుంబముతో కావలెను. వయస్సు 25సం।। నుండి 50 సం।।ల లోపు ఉండవలెను. 8500482999
■ గుంటూరు సిటీలో ప్రముఖ సంస్థలో పని చేయుటకు అనుభవం కలిగిన మగ సెక్యూరిటీ గార్డ్స్ కావలెను. అర్హత: 10th వయస్సు 18 నుండి 50 సం।।లలోపు భోజన సౌకర్యం. 9059662297
■ ప్రముఖ బ్యాంక్ అనుబంధ సంస్థ నందు P/T, F/T పనిచేయుటకు ఆసక్తి గల స్త్రీ/పు।। అభ్యర్థులు కావలెను. సంప్ర: 9515980476, 9653675378
■ ప్రముఖ సెక్యూరిటీ సంస్థలో మార్చురీ ఏరియాలో 8గం।। పనిచేయుటకు అనుభవంగల సెక్యూరిటీ గార్డులు, లేడీసెక్యూరిటీగార్డులుకావలెను.ఆకర్షణీయమైన జీతం రూంఫ్రీ+భోజనంఫ్రీ 9847294830, 9553013480
■ నారాకోడూరులోని కంపెనీలో పని చేయుటకు వర్కర్స్ కావలెను. జీతం: 20 వేలు + రూం ఫ్రీ. 12గం।।డ్యూటీ. సంప్ర 8499988924, 9959099560
■ గుంటూరు సిటీలోని సంజీవి హాస్పిటల్ నందు కంప్యూటర్ ఆపరేటర్ ICU నర్సింగ్ స్టాఫ్, Emergency (ER) Team, ANM Staff, వార్డు స్టాఫ్, ఫార్మసిస్ట్ HR, ల్యాబ్ టెక్నీషియన్స్ కావలెను. జీతం + వసతి సౌకర్యం కలదు. సంప్ర।। 9092665544
■ ప్రముఖ ఆఫీస్ నందు పనిచేయుటకు ఉత్సాహవంతులైన యువతీ/యువకులు కావలెను. P/T-10K, F/T-20K. Work from home కూడా కలదు. Qul:Inter-anydegree 9133208220
■ గుంటూరు సిటీలోని ప్రముఖ బార్ & రెస్టారెంట్ నందు పనిచేయుటకు అనుభవం గల వెయిటర్లు కావలెను. సంప్ర। 9160320319
■ Wanted Female Computer operator, Hospital billing experience, Female B.Pharmacist/D.Pharmacist, Male nursing staff, Housekeeping staff 9030213662, 6302848852
■ ప్రముఖ Elivator కంపెనీలో టెక్నికల్ హెల్పర్స్ కావలెను. జీతం: రూ.10,000/- టైమింగ్స్ 9.30am-6.30pm, ఆదివారం సెలవు. 9951852037, 9666680694
■ Green Power Solar Solutions వసంతరాయపురం 2వ లైనులో వర్క్ చేయుటకు డెమో సేల్స్ గార్ల్స్-15, సేల్స్ ఎగ్జిక్యూటివ్స్-15, సేల్స్ మేనేజర్స్-15. 9398951638, 8341887776
■ ప్రముఖ కంపెనీ నందు పర్మినెంట్‌గా జాబ్ చేయుటకు యువతి/ యువకులు కావలెను. అ: 7th- డిగ్రీ, జీ: 15-20వేలు రూం+మీల్స్ వెంటనే జాయినింగ్. 9440817759
■ నరసరావుపేటలోని Internet మరియు Pancard సెంటర్ నందు పనిచేయుటకు స్త్రీ/ పు।।లు కావలెను. ఆకర్షణీయమైన జీతం ఇవ్వబడును. 9652544569, 7075589587
■ వెంటనే కావలెను. Ltd, MNC కంపెనీలో రిసెప్షనిస్ట్,టెలికాలర్స్,డేటాఎంట్రీ, సూపర్‌వైజర్స్, అకౌంటెంట్స్, ఆఫీస్ బోయ్స్, మేనేజర్, ఆఫీసు బాయ్స్, హెల్పర్స్, Qul: 10th-PG 7993976590
■ Wanted Marketing Executives & Campus Incharges to work in Sri Medha College located at Gnt. Salary basad on experience. 9248746001
■ Don Bosco ITI, Guntur Requires an instuctor / teacher for an electrical trade. Qul: ITI with CTI or Diploma or B.Tech 9444328844
■ నరసరావుపేట ఆయుర్వేద మందుల తయారీ కంపెనీలో పనిచేయుటకు స్త్రీలు మరియు రిప్రజెంటేటివ్స్ కొరకు పురుషులు కావలెను. సంప్ర: 9441472217
■ ప్రముఖ సంస్థలో పనిచేయుటకు సెక్యూరిటీ గార్డ్స్ కావలెను. వ: 55 సం।। లోపు ఆకర్షణీయమైన జీతం, గుంటూరు. 9121181888, 8019319597
■ ప్రముఖ రియల్‌ఎస్టేట్ సంస్థనందు డోర్ టు డోర్ మార్కెటింగ్ చేయుటకు ఎగ్జిక్యూటివ్స్ M/Fకావలెను.అ:10th ఆపైన, వ:18-35సం।। జీతం:12000 7569525896, 7004197268
■ మంగళగిరి నందు ప్రముఖ పరిశ్రమలో పనిచేయుటకు సెక్యూరిటీ గార్డులు, హౌస్ కీపింగ్ వర్కర్స్ కావలెను. సంప్ర।। ✆ 98489 77496, 92980 11777.
■ మీ ఇంటి వద్దనే వుండి మీ మొబైల్ ద్వారా మా కంపెనీ యొక్క Message పంపుతూ వారానికి 3500/- సంపాదించుకోండి. వాట్సాప్ చేయండి. సంప్ర. 8573688520, 8058688520.
■ నూతనంగా ప్రారంభించుచున్న ఆఫీసులో పని చేయుటకు స్టాఫ్ కావలెను. వయస్సు: 30సంవత్సరముల లోపు. అర్హత: 10th ఆపైన వివరములకు సంప్రదించండి: 90103 16513.
■ మా ఆఫీసు న్యూ ఫ్రాంచైజీ ద్వారా మీ ఖాళీ సమయంలో పార్ట్ టైమ్ / ఫుల్ టైమ్ గా వర్క్ చేస్తూ 15వేలు ఆపైన సంపాదించే అవకాశం. సంప్ర।। 9177736926.
■ రామకృష్ణ గ్రూపు (AP NO-1) VJA, HYD. శ్రీమంతుల ఇండ్లలో వృద్ధుల సేవకు, ఇంటి/ వంట పని, డ్రైవర్ కొరకు వర్కర్స్ కావలెను. భోజనం+వసతి+జీతం: 15-21 వేలు. ఏజెంట్లకు 5 వేలు కమీషన్ ✆ 92814 52828, 92814 52833
■ సూపర్ వైజర్ లు కావలెను. నరసారావుపేట, మునిసిపాలిటి (Clap programme) నందు చెత్త సేకరణ ఆటోలను పర్యవేక్షించేందుకు అనుభవం గలవారు కావలెను ✆ 6977937517, 8978111397
■ త్రివేణి హోంకేర్ హైదరాబాద్ నందు వృద్ధులను, పేషెంట్స్‌ను చూసుకొనుటకు వర్కర్స్/ నర్సులు కావలెను. ఫ్రీ వసతి + భోజనం. జీ: 18K. Ph: 9848571888 / 9640400073
■ మెడ్ ప్లస్ ఫార్మసీ బాపట్ల జిల్లాలోని రేపల్లె, బాపట్ల యందు మెడికల్ షాప్‌లో పని చేయుటకు ఫార్మసిస్ట్ (PCI కలిగినా) D/B/M ఫార్మసీ మరియు మెడికల్ షాప్‌లో అనుభవం కలవారు కావలెను. ఫోన్: 8498062399, 7660005077
■ Seron Laboratories Pvt Ltd, Chennai. A Well Established Pharmaceutical Company Requires Medical Representatives for The HQ Guntur with 1-2 years Exp. Interested Candidates Contact: 9600091356/ 9840422539. mail:seronlaboratories@gmail.com

ఈ పేజీలో ప్రకటనల కొరకు సంప్రదించండి
గుంటూరు
97030 13015
97034 67843
92904 02000

గమనిక
సాక్షి తెలుగు దినపత్రికలో రోజూ ప్రచురించే క్లాసిఫైడ్ ప్రకటనలు చదివి, వాటిని నిశితంగా పరిశీలించిన పిదప ప్రతిస్పందించాల్సిందిగా మా పాఠకులను కోరడమైనది. ప్రకటనదారు తెలిపే లేదా క్లెయిమ్ చేసే వాటితో ఈ వార్తా పత్రికకు ఎలాంటి సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

बैंक ऑफ़ बड़ौदा Bank of Baroda **బ్యాంక్ ఆఫ్ బరోడా**
REGIONAL STRESSED ASSETS RECOVERY BRANCH, VIJAYAWADA

స్థిరాస్తుల విక్రయం కొరకు అమ్మకం నోటీసు
(సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 యొక్క రూల్ 8(2) & 8(6)లోని నిబంధనలతో చదువుతూ సెక్యూరిటైజేషన్ & రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ & ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం, 2002 కింద స్థిరాస్తుల అమ్మకము కొరకు ఇ-వేలం అమ్మకం ప్రకటన)

స్కాన్ చేయండి — సవివరమైన నియమ నిబంధనల కొరకు

ఇందుమూలముగా సాధారణ ప్రజానీకానికి మరియు ప్రత్యేకంగా రుణగ్రహీత (లు), మరియు హామీదారు (లు) కు తెలియజేయునది ఏమనగా ఈ దిగువ వివరించబడిన స్థిరాస్తి సెక్యూర్డ్ క్రెడిటార్ గారికి తనఖా / చార్జ్ చేయబడి బ్యాంక్ ఆఫ్ బరోడా యొక్క అధీకృత అధికారిచే (సెక్యూర్డ్ క్రెడిటార్) స్వాధీనము చేసుకోబడింది ఈ దిగువ చెప్పబడిన ఖాతా(లు) యొక్క మొత్తమును తగిన వసూలు చేసికొనుటకు సదరు స్థిరాస్తులను "ఎక్కడ ఏమి వున్నదో అదే" "అక్కడ ఏమి ఉన్నదో అదే" మరియు "ఏదైతే ఉన్నదో అదే" ప్రాతిపదికన అమ్మకం జరుపబడును. రుణగ్రహీత (లు)/హామీదారు (లు)/ సెక్యూర్డ్ అసెట్స్/లు/ బకాయిలు/రిజర్వ్ ధర/ఇ-వేలం తేది & సమయం, బయానా మరియు బిడ్ పెంపుదల మొత్తం వివరాలు ఈ దిగువ పేర్కొనబడినవి.

రుణగ్రహీతలు / హామీదారుల పేర్లు మరియు చిరునామా	స్థిరాస్తుల వివరములు	బకాయి మొత్తము	వేలం తేది & సమయం	రిజర్వు ధర, ఇ.యం.డి., బిడ్ పెంపుదల మొత్తం
1) రుణగ్రహీత : 1) మెస్సర్స్ శ్రీ విఘ్నేశ్వర ప్యాకేజింగ్, ప్రొప్రయిటర్ : మలిశెట్టి అరుణ, డి.నెం. 619-1, జడ్‌పి హైస్కూల్ దగ్గర, నాదెండ్ల, నాదెండ్ల మండలం, గుంటూరు జిల్లా, ఎపి - 522619 2) శ్రీమతి మలిశెట్టి అరుణ, భర్త : మలిశెట్టి రాము, 4-13, పడమటి బజారు, పోలేరమ్మ గుడి దగ్గర, గణపవరం, నాదెండ్ల మండలం, గుంటూరు జిల్లా, ఎపి - 522619. 3) శ్రీ గంధి మల్లిఖార్జునరావు, తండ్రి : వెంకటేశ్వర్లు, 9-136-3, రామ్‌నగర్, రామాలయం దగ్గర, గణపవరం, నాదెండ్ల మండలం, గుంటూరు జిల్లా, ఎపి - 522619. 4) శ్రీమతి గంధి శ్రీ గౌతమి, భర్త : గంధి మల్లిఖార్జునరావు, 9-136-3, రామ్‌నగర్, రామాలయం దగ్గర, గణపవరం, నాదెండ్ల మండలం, గుంటూరు జిల్లా, ఎపి - 522619.	శ్రీ గంధి మల్లిఖార్జునరావు, తండ్రి : వెంకటేశ్వర్లు గారి పేరిట గుంటూరు జిల్లా, పెదకాకాని సబ్ రిజిస్ట్రేషన్ జిల్లా, వెనిగండ్ల గ్రామ పంచాయతీ, వెనిగండ్ల గ్రామ డి.నెం. 371 వద్ద ఏపీఐఐసీ ఉడా విజయవాడ లేఅవుట్ ప్లాట్ నెం. 184 వద్ద ఎకరా 11.74 సెంట్ల విస్తీర్ణంలోని స్థలము అందలి 400 చ॥గ॥ మరియు దానికి పడమర వైపున గల స్థలము 144.7/9 చ॥గ॥ల విస్తీర్ణంలోని ఖాళీ స్థలము మాత్రమే. డాక్యుమెంట్ నెం. 4768/2008, తేది : 10-10-2008. హద్దులు : తూర్పు : నరశింశెట్టి శ్రీనివాసరావు గారి ప్లాట్ నెం. 184కి చెందిన ఆస్తి కొంత వరకు - 76.6 అ॥, పడమర : ప్లాట్ నెం. 185 - 76.6 అ॥, దక్షిణం : ప్లాట్ నెం. 181 - 17 అ॥, ఉత్తరం : 33 అ॥ వెడల్పు గల రోడ్డు - 17 అ॥.	రూ. 87,65,610/- (అక్షరాలా ఎనభై ఏడు లక్షల అరవై ఐదు వేల ఆరు వందల పది రూపాయలు మాత్రమే) + చెల్లించని వడ్డీ మరియు ఇతర ఖర్చులు మొ॥	ది. 06-11-2023 సమయం : మ॥ 02.00 గం॥ నుండి సా॥ 06.00 గం॥ వరకు (ప్రతి 10 నిమిషాలకు ఒక సారి ఆటో ఎక్స్‌టెన్షన్ ఉంటుంది.	రిజర్వు ధర : రూ. 4,34,000/- ధరావత్తు : రూ. 43,400/- బిడ్ పెంపుదల మొత్తం : రూ. 10,000/-
		స్వాధీనం యొక్క స్వభావము : భౌతికం		
		ఆస్తి తనిఖీ యొక్క తేది & సమయం : ది. 01-11-2023, ఉ॥ 11.00 గం. నుండి సా॥ 04.00 గం. వరకు		
2) రుణగ్రహీత : 1) మెస్సర్స్ సుజిత్ ఎంటర్‌ప్రైజెస్, పార్టనర్స్ : యం. అరుణ & జి. మల్లిఖార్జునరావు, జడ్‌పి హైస్కూల్ దగ్గర, నాదెండ్ల, నాదెండ్ల మండలం, గుంటూరు జిల్లా, ఎపి - 522619 2) శ్రీమతి యం. అరుణ, భర్త : యం. రాము, 4-13, పడమటి బజారు, పోలేరమ్మగుడి దగ్గర, గణపవరం, నాదెండ్ల మండలం, గుంటూరు జిల్లా, ఎపి - 522619. 3) శ్రీ గంధి మల్లిఖార్జునరావు, తండ్రి : వెంకటేశ్వర్లు, 9-136-3, రామ్‌నగర్, రామాలయం దగ్గర, గణపవరం, నాదెండ్ల మండలం, గుంటూరు జిల్లా, ఎపి - 522619.	శ్రీ గంధి మల్లిఖార్జునరావు, తండ్రి : వెంకటేశ్వర్లు గారి పేరిట నర్సరావుపేట రిజిస్ట్రేషన్ జిల్లా, చిలకలూరిపేట సబ్ రిజిస్ట్రేషన్ జిల్లా, నాదెండ్ల గ్రామ పంచాయితీ, నాదెండ్ల గ్రామ డి.నెం. 637/డి వద్ద 68.0 చ॥గ॥ల విస్తీర్ణంలోని స్థలము. డాక్యుమెంట్ నెం. 3629/2012, తేది : 23-05-2012. హద్దులు : తూర్పు : ఈ ఆస్తికి మరియు పెదపల్లి విజయలక్ష్మి గారి ఇంటికి మధ్య ఉమ్మడి గోడ - 10 1/2 గజాలు; పడమర : బజారు - 10 1/2 గజాలు, దక్షిణం : గల్లీ బజారు - 6 1/2 గజాలు, ఉత్తరం : ఈ ఆస్తికి మరియు దీకూరి వెంకట నారాయణ గారి ఇంటికి మధ్య గల ఉమ్మడి గోడ - 6 1/2 లింకులు.	రూ. 96,76,473.65/- (అక్షరాలా తొంభై ఆరు లక్షల డెబ్బై ఆరు వేల నాలుగు వందల డెబ్బై మూడు రూపాయల అరవై ఐదు పైసలు మాత్రమే) + చెల్లించని వడ్డీ మరియు ఇతర ఖర్చులు మొ॥	06-11-2023 సమయం : మ॥ 02.00 గం॥ నుండి సా॥ 06.00 గం॥ వరకు (ప్రతి 10 నిమిషాలకు ఒక సారి ఆటో ఎక్స్‌టెన్షన్ ఉంటుంది.	రిజర్వు ధర : రూ. 1,29,000/- ధరావత్తు : రూ. 12,900/- బిడ్ పెంపుదల మొత్తం : రూ. 10,000/-
		స్వాధీనం యొక్క స్వభావము : భౌతికం		
		ఆస్తి తనిఖీ యొక్క తేది & సమయం : ది. 01-11-2023, ఉ॥ 11.00 గం. నుండి సా॥ 04.00 గం. వరకు		
3) రుణగ్రహీత: మెస్సర్స్ వాసవి కాటన్ ట్రేడర్స్, ప్రొప్రయిటర్: మానికొండ నరసయ్య, కేరాఫ్: మెస్సర్స్ కె. లీలా మహేశ్వరరావు కాటన్ జిన్నింగ్ మిల్, పరమేశ్వర వేబ్రిడ్జ్ ప్రక్కన, ఏటుకూరు రోడ్డు, గుంటూరు - 522003, ఎపి. ప్రొప్రయిటర్: శ్రీ మానికొండ నరసయ్య, తండ్రి: పెద్ద మాలకొండయ్య, ఫ్లాట్ నెం. 205, ఆర్కిడ్ సౌత్ బ్లాక్, బృందావన ఎన్‌క్లేవ్, ఏటుకూరు రోడ్డు, గుంటూరు - 522003, ఎపి. హామీదారు : శ్రీమతి మానికొండ వెంకట నారాయణ, భర్త : యం. నరసయ్య ఫ్లాట్ నెం. 205, ఆర్కిడ్ సౌత్ బ్లాక్, బృందావన ఎన్‌క్లేవ్, ఏటుకూరు రోడ్డు, గుంటూరు-522003 హామీదారు : శ్రీ యేసుగంటి మునలయ్య, తండ్రి : వెంకటేశ్వర్లు, డి.నెం. 20-18-209, 9వ లైన్, డి.ఎస్ నగర్, ఏటుకూరు రోడ్డు, గుంటూరు - 522003, ఎపి.	శ్రీ మానికొండ నరసయ్య, తండ్రి : శ్రీ మానికొండ పెద్ద మాలకొండయ్య గారి పేరిట గుంటూరు జిల్లా, గుంటూరు మున్సిపల్ కార్పొరేషన్ ఏరియా, పాత డి.నెం. 1139, కొత్త డి.నెం. 1139/4, దగ్గర డి.నెం. 19-16-10, కమ్మ శేషయ్య గ్రౌండ్స్, ఇందిర కాలనీ, కృష్ణ ప్రకాష్ జిన్నింగ్ మిల్ & బొంతపాడు డొంక రి దగ్గరగా, 571 చ॥గ॥ల విస్తీర్ణంలోని ఖాళీ స్థలము. హద్దులు : తూర్పు : రియాజుద్దీన్ గారి స్థలము, పడమర : నేలకుర్తి నాగయ్య గారి స్థలము, ఉత్తరం : కొంపల్లి మల్యాద్రి గారి స్థలము, దక్షిణం : రియాజుద్దీన్ గారి స్థలము.	రూ. 65,15,238/- (అక్షరాలా అరవై ఐదు లక్షల పదిహేను వేల రెండు వందల ముప్పై ఎనిమిది రూపాయలు మాత్రమే) + చెల్లించని వడ్డీ మరియు ఇతర ఖర్చులు మొ॥	06-11-2023 సమయం : మ॥ 02.00 గం॥ నుండి సా॥ 06.00 గం॥ వరకు (ప్రతి 10 నిమిషాలకు ఒక సారి ఆటో ఎక్స్‌టెన్షన్ ఉంటుంది.	రిజర్వు ధర : రూ. 25,69,000/- ధరావత్తు : రూ. 2,56,900/- బిడ్ పెంపుదల మొత్తం : రూ. 10,000/-
		స్వాధీనం యొక్క స్వభావము : భౌతికం		
		ఆస్తి తనిఖీ యొక్క తేది & సమయం : ది. 01-11-2023, ఉ॥ 11.00 గం. నుండి సా॥ 04.00 గం. వరకు		
4) రుణగ్రహీత: మెస్సర్స్ సాయి బాలాజీ కాటన్ ట్రేడర్స్, ప్రొప్రయిటర్ : శ్రీ పరిమి బ్రహ్మయ్య, కేరాఫ్ : మెస్సర్స్ విజయ దుర్గ ట్రేడర్స్, డి.నెం. 64/3, మహాలక్ష్మిపురం, ఏటుకూరు రోడ్డు, గుంటూరు - 522003, ఎపి. ప్రొప్రయిటర్: శ్రీ పరిమి బ్రహ్మయ్య, తండ్రి : మాలకొండయ్య, ఫ్లాట్ నెం. 104, లావెండర్ వార్డ్, బృందావన్ ఎన్‌క్లేవ్, ఏటుకూరు రోడ్డు, గుంటూరు - 522003, ఎపి. హామీదారు : శ్రీ కరణం తిరుపతిరావు, తండ్రి : కరణం సింగయ్య, డి.నెం. 20-18-236, 10వ లైన్, డి.ఎస్ నగర్, ఏటుకూరు రోడ్డు, గుంటూరు - 522003, ఎపి.	శ్రీ పరిమి బ్రహ్మయ్య, తండ్రి : మాలకొండయ్య గారి పేరిట కొత్త గుంటూరు మున్సిపల్ కార్పొరేషన్ లిమిట్స్, ఏటుకూరు రోడ్డు, డి.నెం. 170, అనంతవరప్పాడు రోడ్డు వద్ద 1032.08 చ॥గ॥ల విస్తీర్ణంలోని నివాస ఖాళీ స్థలము. హద్దులు : ఉత్తరం : ఆస్తి యొక్క మిగిలిన పార్ట్, దక్షిణం : కటారి పెంచు గారి భూమి, తూర్పు : అనంతవరప్పాడు రోడ్డు, పడమర : ఎండోమెంట్ వారి భూమి.	రూ. 1,00,42,036/- (అక్షరాలా ఒక కోటి నలభై రెండు వేల ముప్పై ఆరు రూపాయలు మాత్రమే) + చెల్లించని వడ్డీ మరియు ఇతర ఖర్చులు మొ॥	06-11-2023 సమయం : మ॥ 02.00 గం॥ నుండి సా॥ 06.00 గం॥ వరకు (ప్రతి 10 నిమిషాలకు ఒక సారి ఆటో ఎక్స్‌టెన్షన్ ఉంటుంది.	రిజర్వు ధర : రూ. 35,00,000/- ధరావత్తు : రూ. 3,50,000/- బిడ్ పెంపుదల మొత్తం : రూ. 10,000/-
		స్వాధీనం యొక్క స్వభావము : భౌతికం		
		ఆస్తి తనిఖీ యొక్క తేది & సమయం : ది. 01-11-2023, ఉ॥ 11.00 గం. నుండి సా॥ 04.00 గం. వరకు		

అమ్మకం యొక్క పూర్తి నియమములు మరియు నిబంధనల కొరకు మా వెబ్‌సైట్ https://www.bankofbaroda.in/e-auction.htm నందలి మూచే ఇవ్వబడిన లింకును చూడండి. మరియు https://ibapi.in కూడా చూడవచ్చును. అర్హత గల బిడ్డర్లు అధీకృత అధికారి శ్రీ వి.వి.ఎస్.ఎస్. రఘు కుమార్, మొబైల్ నెం. 7675916976 నందు సంప్రదించవచ్చును.

ప్రదేశం : విజయవాడ, తేది : 19-10-2023 — చీఫ్ మేనేజర్ & అధీకృత ఆఫీసర్, బ్యాంక్ ఆఫ్ బరోడా